|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక-సామాజిక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

Spot Speed NEWS

సంవత్సరం : 1 | సంచిక : 239 | బుధవారం | 26 ఆగస్టు 2026 | www.tmedia.net.in

## శ్రీ అయ్యప్ప స్వామి మహాత్మ్యం



శ్రీ అయ్యప్ప స్వామి భక్తుల పాలిట కలియుగ వరదైవం. ఆయనను హరిహరపుత్రుడు అని పిలుస్తారు. మహావిష్ణువు మోహినీ రూపంలో, పరమశివుని అనుగ్రహంతో జన్మించిన దివ్యస్వరూపమే శ్రీ అయ్యప్ప స్వామి అని పురాణాలు చెబుతున్నాయి.

❖ **మహిషి సంహారం**

లోకాలను భయభ్రాంతులకు గురిచేస్తున్న మహిషి అనే రాక్షసిని సంహరించడానికి అయ్యప్ప స్వామి అవతరించారు. తన అపారమైన శక్తితో మహిషిని సంహరించి ధర్మాన్ని రక్షించారు. అందుకే ఆయనను ధర్మశాస్తా అని కూడా పిలుస్తారు.

❖ **శబరిమల మహిమ**

కేరళలోని పవిత్రమైన శబరిమల క్షేత్రంలో అయ్యప్ప స్వామి కొలువై ఉన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు కఠినమైన నియమాలతో 41 రోజుల దీక్ష చేపట్టి స్వామిని దర్శించుకుంటారు.

❖ **స్వామియే శరణం అయ్యప్ప**

అయ్యప్ప దీక్షలో ప్రధానమైన సందేశం సమానత్వం మరియు సోదరభావం. కులం, మతం, ధనిక-పేద అనే భేదాలు లేకుండా భక్తులందరూ ఒకరినొకరు "స్వామి" అని పిలుచుకోవడం ఈ సంప్రదాయం యొక్క గొప్పతనం.

❖ **అయ్యప్ప స్వామి సందేశం**

"ధర్మాన్ని ఆచరించు.... ప్రేమతో జీవించు... అందరిలో దేవుణ్ణి చూడి."



## మదర్ తెరిస్సా జయంతి



నిరుపేదలకు, రోగులకు నిస్వార్థ సేవలు అందించిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ టెరిస్సా 1910 ఆగస్టు 26 న జన్మించారు.
ఆమె మానవతా సేవలను స్మరించుకుంటూ ఈ రోజును గుర్తుచేసుకుంటారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం సరికాదు



- తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో దారం కనిపించిందంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో టీటీడీ దృష్టికి వచ్చింది.
- టీటీడీ ప్రతిరోజూ శ్రీ వైష్ణవ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలను అత్యంత పవిత్రతతో, పరిశుభ్రతా ప్రమాణాలను పాటిస్తూ భారీ స్థాయిలో తయారు చేసి భక్తులకు అందిస్తోంది.
- లడ్డూ తయారీకి వినియోగించే ముడి పదార్థాలను ఆర్టిఫిషియల్ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంగ్రిడియెంట్ సార్టింగ్ మిషన్ ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో తనిఖీ చేయడం జరుగుతోంది.
- ముడి పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలోనూ టీటీడీ కఠినమైన ప్రమాణాలను పాటిస్తోంది. ఈ విధానంలో లడ్డూ తయారీలో వేరే పదార్థాలు కలిసేందుకు అవకాశమే ఉండదు. భక్తులకు అందించే ప్రతి ప్రసాదం నాణ్యతగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోంది.
- అయితే, కొందరు వ్యక్తులు టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశంతో స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదంపై భక్తుల్లో అపోహలు కలిగించేలా నిర్ధారణ లేని వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేయడం సరికాదు.
- శ్రీవారి ప్రసాదం విషయంలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.
- భక్తులు ఇలాంటి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయకుండా, ఏదైనా అనుమానాస్పద విషయం కనిపిస్తే వెంటనే టీటీడీ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరుతోంది.
- శ్రీవారి ప్రసాదాల పవిత్రత, నాణ్యత, పరిశుభ్రతను కాపాడటానికి టీటీడీ ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

## అడవిలో ఉపాయం



ఒక అడవిలోని నది వడ్డున ఒక తాబేలు ఉండేది. ఓ రోజు సాయంత్రం అది నీటిలోంచి బయటకు వచ్చి ఒడ్డుపై నెమ్మదిగా అటూ ఇటూ తిరగసాగింది. ఇంతలో అక్కడకు వచ్చిన నక్క దాన్ని చూసి నీటిలోకి వెళ్ళి పోవాలనుకుంది తాబేలు. కానీ అంతలో నక్క దాన్ని చూడనే చూసింది. వెంటనే తాబేలు కాళ్ళు, తల లోపలికి లాక్కొని కదలకుండా ఉండిపోయింది. నక్క దాన్ని దగ్గరకు వచ్చి పట్టుకుని చూసింది. పైని డిప్ప గట్టిగా తగిలింది. తాబేలును తిరగేసి మూతిని దగ్గరగా పెట్టింది. నక్క తనని పరీక్షిస్తున్నంత సేపు తాబేలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఊపిరి బిగబట్టి కూర్చుంది. తాబేలు ముక్కు చూసి తీవ్రంగా ఆలోచించింది. ఇంతలో దానికి ఉపాయం తట్టడంతో ధైర్యం చేసి తల బయటకు పెట్టింది.

"అయ్యో నక్క బావా! నన్ను శ్రీఘ్ర పడా నా శరీరం మీద మాంసం తినేదు. అది నీకు అరకొరక నక్క బావా. నీటిలో రాగానే గాలి తగిలి గట్టిపడిపోతాను. మళ్ళీ నీకు తగలాయనుకో... వెంటనే మెత్తబడతాను. అందుకే నన్ను నువ్వు కొంచెం నీటిలో నానబెట్టు. ఆ తర్వాత కడుపారా తినొచ్చు" అని చెప్పింది.

నక్క కూడా తెలివైనది కదా. అందువల్ల తాబేలు మాటలు నమ్మనట్టుగానే తల ఊపింది. తాబేలును నీటిలో ఉంచి, పారిపోకుండా కాలితో నొక్కి పట్టింది.

అప్పుడు తాబేలు తెలివిగా నక్క బావా,నేను పూర్తిగా నానాను. కానీ నువ్వు కాలు పెట్టిన చోటు నానలేదు" అని చెప్పింది. వెంటనే తాబేలు నీటిలోకి జారుకుంది.

**నీతి: ఉపాయంతో ఆపదలను కూడా తప్పించుకోవచ్చు.**

## పంచాంగం

**26 ఆగస్టు 2026, బుధవారం**

**వాసరం:** బుధవారం (సౌమ్యవాసరః)

**మాసము:** శ్రావణ మాసం

**పక్షము:** శుక్ల పక్షం

**తిథి:** త్రయోదశి
ఉదయం 07:59 వరకు, తదుపరి చతుర్దశి

**నక్షత్రము:** శ్రవణం
(ఆగస్టు 27 రాత్రి 12:48 వరకు)

**యోగము:** సౌభాగ్య
ఉదయం 07:59 వరకు, తదుపరి శోభన

**కరణము:** తైతుల
ఉదయం 07:59 వరకు, తదుపరి గర

## సమయాలు

**సూర్యోదయం:** 06:00

**సూర్యాస్తమయం:** 06:35

**రాహుకాలం:** మధ్యాహ్నం 12:15 నుంచి 01:48 వరకు

**యమగండం:** ఉదయం 07:35 నుంచి 09:08 వరకు

**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:53 నుంచి 12:43 వరకు